కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు, జనవరి 26 : మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణలో ఎఫ్ఎస్‌సీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మందుల సామేల్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులకు కందులను అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ పేలపుడి వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎన్.విమలావెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, పోచం జగన్నాథం, ఎండీ ఖాజీ సమీరుద్దీన్, సోమ వెంకటేశ్వర్లు, బుస్స రవి, చిత్తలూరి సోమయ్య, లక్ష్మీనర్సింహారెడ్డి, సీఈఓ కొణతం వరలక్ష్మి, మార్క్‌ఫెడ్ డీఎం జ్యోతి, మార్కెట్ సెక్రటరీ ఉమామహేశ్వర్ పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపు

- మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత క్యామ మల్లేశ్

విజేతలకు బహుమతులు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు క్యామ మల్లేశ్, పాల్వాయి స్రవంతి

సంస్థాన్ నారాయణపురం, జనవరి 26 : క్రీడలతో స్నేహభావం పెరుగడంతోపాటు శారీరక ధృఢత్వం పెంపొందుతుందని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి క్యామ మల్లేశ్ అన్నారు. మండలంలోని జనగాం గ్రామంలో నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ సీజన్-2 లీగ్ విజేతలకు ఆదివారం బహుమతులు ప్రదానం చేశారు. వెంకంబావితండా జట్టు మొదటి బహుమతి, మర్రిబావితండా ద్వితీయ, జనగాం జట్టు తృతీయ బహుమతి గెలుచుకున్నాయి. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, మండలాధ్యక్షుడు నర్రి నర్సింహ, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తిరుమలేశ్, నాయకులు శివరాత్రి విద్యాసాగర్, గడ్డం మురళీధర్‌రెడ్డి, బైకని సైదులు, గడ్డం నరేశ్, గడ్డం పెంటయ్య, ముత్యాలు పాల్గొన్నారు.

భువనగిరిలోని జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

రామన్నపేటలో పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష

భువనగిరి అర్బన్ : బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి నినాదాలు చేస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, నాయకులు

ఘనంగా గణతంత్ర వేడుకలు

నమస్తే తెలంగాణ, న్యూస్ నెట్‌వర్క్ : 76వ గణతంత్ర దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వివిధ పార్టీలు, ప్రజాసంఘాల ఆఫీసుల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు జాతీయ జెండాలను ఎగురవేసి వందనం చేశారు. రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగం గొప్పతనాన్ని వివరించారు. భువనగిరిలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డితో కలిసి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి సెల్యూట్ చేశారు.

యాదగిరిగుట్ట : లక్ష్మీనర్సింహస్వామి కొండపైన వీవీఐపీ అతిథి గృహం వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఆలయ ఈఓ భాస్కర్‌రావు, చిత్రంలో అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి

భువనగిరిలోని జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు

చౌటుప్పల్ : ఆర్డీఓ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, సెల్యూట్ చేస్తున్న అధికారులు, పోలీసులు

భూదాన్ పోచంపల్లి : జాతీయ జెండాను ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్‌నాయక్, సిబ్బంది

వలిగొండ : తాసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది

ఆత్మకూరు(ఎం) : పోలీస్‌స్టేషన్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎస్ఐ కృష్ణయ్య, పోలీస్ సిబ్బంది

బీబీనగర్ : ఎంపీడీఓ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి

అడ్డగూడూరు : పోలీస్‌స్టేషన్‌లో జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న ఎస్ఐ నాగరాజు, సిబ్బంది

మోత్కూరు : తాసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న తాసీల్దార్ రాంప్రసాద్, వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు

మోత్కూరు తాసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను అవిష్కరించిన తాసీల్దార్ రాంప్రసాద్, వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు.

తుర్కపల్లి : తాసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేస్తున్న తాసీల్దార్ దేశ్యా, అధికారులు, సిబ్బంది

'అంబేద్కర్ చిత్రం లేకుండా జెండా ఎగురవేసిన వారిపై చర్యలు తీసుకోవాలి'

మోత్కూరు, జనవరి 26 : గణతంత్ర వేడుకల్లో అంబేద్కర్ చిత్రం లేకుండా జాతీయ జెండాను ఎగురవేసిన బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్యపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అంబేద్కర్ ఫొటోను ఉద్దేశపూర్వకంగా పెట్టకుండా నిబంధనలు అతిక్రమించి జాతీయ జెండాను ఎగురవేయడాన్ని వారు ఖండించారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు గణపాక నవీన్, మేడి వినయ్, మెంట గణేశ్, పందుల విఘ్నేష్, పాలడుగు సాయి, మణి పాల్గొన్నారు.

పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న దళిత సంఘాల నాయకులు

केनरा बैंक కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) सिंडिकेट Syndicate
రికవరి సెక్షన్ ఆర్ఓ రంగారెడ్డి

హయత్‌నగర్ బ్రాంచ్ (13315)
డి.నెం.7-76, నేషనల్ హైవే-9, హయత్‌నగర్, రంగారెడ్డి జిల్లా-501505. ఫోన్ నెం.040-24200300

అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన, కెనరా బ్యాంక్ యొక్క నార్సింగి బ్రాంచి అధికృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారుల నుండి **కెనరా బ్యాంక్ హయత్‌నగర్ బ్రాంచి** (13315)కు బకాయిలు + దానిపై వర్తించని వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలను రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన" 28 ఫిబ్రవరి 2025న** విక్రయించబడతాయని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. తెలిసిన రుణభారాలతో స్థిరాస్తి వివరాలు మరియు పూర్తి వివరణ.

ఇ-వేలం తేది & సమయం: 28-02-2025న మ. 12.30 గం. నుండి మ. 01.30 గం. వరకు (అమ్మకం ముగిసేంత వరకూ ప్రతిసారీ 10 నిమిషాల కాలవ్యవధిగల అపరిమిత పొడిగింపులతో) బయానా దాఖలుకు చివరి తేది: 28-02-2025న ఉ.11.00 గం.

1 **రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు) పేరు మరియు చిరునామా: 1) మెసర్స్ భీష్మ జ్యూట్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్,** ప్రాతినిధ్యం వహిస్తున్నవారు దాని డైరెక్టర్లు దిగువ తెలిపిన విధంగా. నమోదిత కార్యాలయం: ఫ్లాట్ నెం. A 109, A V ఇన్‌ఫో ప్రైడ్, 1వ అంతస్తు, సంపూర్ణ హోటల్ ఎదురుగా, ఉప్పల్, మేడిపల్లి, తెలంగాణ-500039. **2) మెసర్స్ భీష్మ జ్యూట్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్,** ప్రాతినిధ్యం వహిస్తున్నవారు దాని డైరెక్టర్లు దిగువ తెలిపిన విధంగా. ఫ్యాక్టరీ: కల్లెం గ్రామం, లింగాలఘనపూర్ మండలం, జనగాం జిల్లా, తెలంగాణ. **డైరెక్టర్లు మరియు హామీదారులు: 1) శ్రీ టి.శ్రీనివాస్ రెడ్డి తండ్రి టి.నర్సింహ రెడ్డి,** ఫ్లాట్ నెం. A 109, A V ఇన్‌ఫో పైడ్, 1వ అంతస్తు, సంపూర్ణ హోటల్ ఎదురుగా, ఉప్పల్, మేడిపల్లి, తెలంగాణ-500039. **2) శ్రీమతి టి.రాధ భర్త టి.శ్రీనివాస్ రెడ్డి,** ఫ్లాట్ నెం. A109, A V ఇన్‌ఫో ప్రైడ్, 1వ అంతస్తు, సంపూర్ణ హోటల్ ఎదురుగా, ఉప్పల్, మేడిపల్లి, తెలంగాణ-500039. **3) శ్రీ టి.విశ్వాత్ రెడ్డి తండ్రి టి.శ్రీనివాస్ రెడ్డి,** ఫ్లాట్ నెం. A 109, A V ఇన్‌ఫో ప్రైడ్, 1వ అంతస్తు, సంపూర్ణ హోటల్ ఎదురుగా, ఉప్పల్, మేడిపల్లి, తెలంగాణ-500039. **4) శ్రీ వేదాంతం శ్రీకాంత్ తండ్రి వి.కరుణాకర్,** ఫ్లాట్ నెం. A109, A V ఇన్‌ఫో ప్రైడ్, 1వ అంతస్తు, సంపూర్ణ హోటల్ ఎదురుగా, ఉప్పల్, మేడిపల్లి, తెలంగాణ-500039.

తేదీనాటికి మొత్తం బకాయి: రూ. 5,94,92,960.11 (ఐదు కోట్ల తొంబై నాలుగు లక్షల తొంబై రెండు వేల తొమ్మిది వందల అరవై రూపాయల పదకొండు పైసలు మాత్రమే) మరియు 01.01.2025 నుండి వర్తించని వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలతో సహా.

స్థిరాస్తుల వివరణ మరియు పూర్తి వివరాలు: లాట్ (1): కల్లెం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, జనగాం జిల్లా, తెలంగాణ వద్ద గల, సర్వేనెం.525/B/1/2 (ఎక.0.20 గుంటలు), 525/B/2 (ఎక.0.16 గుంటలు), 525/2 (ఎక.1.00 గుంటలు), 525/B/1/1 (ఎక.1.05 గుంటలు), 525/2/2 (ఎక.0.05 గుంటలు) (మొత్తం ఏరియా-ఎక.2-36 గుంటలు) వద్ద గల, 9016.72 చ.గజాలు (13106.72-4090 చ.గజాలు) విస్తీర్ణంతో కమర్షియల్ భూమి (వ్యవసాయేతర మళ్లించిన భూమి)MODTD రూపంలో EMT. 1) ఎక.0.10 గుంటలు భూమి నిమిత్తం శ్రీమతి తాడూరి రాధ భర్త శ్రీ టి. శ్రీనివాస్ రెడ్డి పేరున రిజిస్టర్ అయిన జనగాం జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం యొక్క 13.12.2019 తేదీనాటి సేల్ డీడ్ నెం.17041/2019 యొక్క కాపీ.

2) ఎక.2.26 గుంటలు భూమి నిమిత్తం శ్రీమతి తాడూరి రాధ భర్త శ్రీ టి. శ్రీనివాస్ రెడ్డి పేరున రిజిస్టర్ అయిన జనగాం జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం యొక్క 02.11.2019 తేదీనాటి సేల్ డీడ్ నెం.15297/2019 యొక్క కాపీ. 3) సమర్థ ప్రాధికారి మరియు రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్, జనగాం జిల్లా యొక్క వ్యవసాయేతర భూమి ప్రొసీడింగ్స్‌లోకి వ్యవసాయ భూమి యొక్క భూమి మళ్లింపు కాపీ. ప్రొసీడింగ్స్ నెం.Re.C/I 131 12020 తేది: 05.08.2020 శ్రీమతి తాడూరి రాధ భర్త తాడూరి శ్రీనివాస్ రెడ్డి పేరున RDO, జనగాం, జనగాం జిల్లా వారిచే జారీచేయబడినది. SRO, జనగాం జిల్లా వద్ద శ్రీమతి టి.రాధ భర్త శ్రీ టి.శ్రీనివాస్ రెడ్డిచే ఎగ్జిక్యూట్ చేయబడిన మా MODTD 3421/2021, తేది: 31.03.2021.

CERSAI వివరాలు: అసెట్ ఐడి: 200054469 6805 మరియు సెక్యూరిటీ ఐడి: 400054363805

రిజర్వు ధర: రూ. 4,05,00,000/-; బయానా: రూ40,50,000/-; బిడ్ పెంపుదల : రూ.25,000/-

లాట్ (2): శ్రీమతి తాడూరి రాధ భర్త శ్రీ టి. శ్రీనివాస్ రెడ్డి పేరున గల, 50.60 చ.గజాలు విస్తీర్ణం అవిభాజ్య వాటాతో మేడిపల్లి, పీర్జాదిగూడ మున్సిపాలిటి, ఘట్కేసర్ మండలం, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, తెలంగాణ వద్ద గల ఇం.నెం.14-63/ఎ-109తో సర్వే నెం.లు 36 మరియు 37లో A V ఇన్‌ఫో ప్రైడ్ మొదటి అంతస్తులో నివాస ఫ్లాట్ నెం.ఎ-109 MODTD రూపంలో EMT. 1) జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఉప్పల్ యొక్క 28.09.2016 తేదీనాటి సేల్ డీడ్ నెం.12005/2016 కాపీ. SRO, నారపల్లి వద్ద శ్రీమతి టి.రాధ భర్త శ్రీ టి.శ్రీనివాస్ రెడ్డిచే ఎగ్జిక్యూట్ చేయబడిన మా MODTD 5133/2021, తేది: 31.03.2021.

CERSAI వివరాలు: అసెట్ ఐడి: 200054470876 మరియు సెక్యూరిటీ ఐడి: 400054364864

రిజర్వు ధర: రూ. 52,00,000/-; బయానా: రూ. 5,20,000/-; బిడ్ పెంపుదల : రూ. 25,000/-

లాట్ (3): శ్రీ టి.శ్రీనివాస్ రెడ్డి తండ్రి టి.నర్సింహ రెడ్డి పేరున గల, కొల్లూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఆలేరు మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా వద్ద గల సర్వే నెం.లు 12/A/6/1 (ఎక.0.29 గుంటలు), 12/A1/1 (ఎక.0.15 గుంటలు), 12/A2/1 (ఎక.0.33 గుంటలు) (మొత్తం ఏరియా- ఎక.1-37 గుంటలు) లో అభివృద్ధి చేయబడిన ఫామ్ ల్యాండ్ MODTD రూపంలో EMT. 1) యాదగిరిగుట్ట SRO, 27.07.2018 తేదీనాటి సేల్‌డీడ్ నెం.1451/2018 కాపీ. ఎస్ఆర్ఓ ఆలేరు మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా వద్ద శ్రీ టి.శ్రీనివాస్ రెడ్డి తండ్రి టి.నర్సింహ రెడ్డిచే ఎగ్జిక్యూట్ చేయబడిన మా MODTD 637/2021, తేది: 31.03.2021.

CERSAI వివరాలు: అసెట్ ఐడి: 200054469729 మరియు సెక్యూరిటీ ఐడి: 400054363849

రిజర్వు ధర: రూ. 1,65,00,000/-; బయానా: రూ. 16,50,000/-; బిడ్ పెంపుదల : రూ. 25,000/-

రిజర్వు ధరలో 10% బయానా మొత్తాన్ని 28 ఫిబ్రవరి, 2025న ఉ.11.00 గం.కు లేదా ఆలోగా baanknet వాలెట్‌లో డిపాజిట్ చేయవలెను. అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కోసం కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (**www.canarabank.com**) లో ఏర్పాటు చేసిన "ఇ-ఆక్షన్" లింక్‌ను రిఫర్ చేయండి లేదా ఏదేని పని రోజున కార్యాలయ వేళలలో హయత్‌నగర్ (13315) కెనరాబ్యాంక్, ఫోన్ నెం.+9980581999 వారిని సంప్రదించవచ్చును.

*బ్యాంక్‌కు తెలిసిన తాకట్టు రుణభారాలు లేవు. వేలం విధానం: ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్
వేలం సర్వీస్ ప్రొవైడర్ వివరాలు: కాగోరు బిడ్డర్లు పోర్టల్ support.baanknet@psballiance.com/ వద్ద తమ పేర్లను రిజిస్టర్ చేసుకోవలెను మరియు ఉచితంగా యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవలెను. కాగోరు బిడ్డర్ సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ PSB అలియన్స్ (baanknet) నుండి ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ పొందవచ్చును, సంప్రదించండి: 8291220220, ఇమెయిల్: support.baanknet@psballiance.com. వెబ్‌సైట్: https://baanknet.com/.

27.01.2025-27.02.2025న ఉ.11.00 గం.మరియు మ.3.00 గం. మధ్య అధీకృత అధికారి ముందస్తు అనుమతితో ఆస్తిని తనిఖీ చేసుకోవచ్చును.

తేది: 23-01-2025, ప్రదేశం: హయత్‌నగర్ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

వలిగొండ : నాతాళ్లగూడెంలో పథకాలను ప్రారంభించి మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పక్కన ఎంపీ కిరణ్‌కుమార్, ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ హనుమంతరావు

వలిగొండ, జనవరి 26 : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన నాతాళ్లగూడెంలో ఆదివారం లబ్ధిదారులకు ఆయా పథకాల మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక నిరంతరం కొనసాగుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల ఉచిత వైద్యం, సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామని, రేషన్ కార్డుల ప్రక్రియ పూర్తికాగానే 6కిలోల సన్న బియ్యం అందజేస్తామని తెలిపారు. నాతాళ్లగూడెంలోని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఐదుగురికి, 96మందికి కొత్త రేషన్ కార్డులు, 380 మందికి రైతు భరోసా, 98 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ హనుమంతరావు, ఆర్డీఓ కృష్ణారెడ్డి, మండల ప్రత్యేకాధికారి జగన్నాథం, డీఆర్‌డీఓ నాగిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భీమానాయక్, మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం చైర్మన్ నరేశ్‌రెడ్డి, తాసీల్దార్ పి.శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, ఏఓ అంజనీదేవి పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేత

యాదగిరిగుట్ట : మండలంలోని సైదాపురం గ్రామంలో మొదటి విడుతగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. 918 మందికి రైతు భరోసా, 172 మందికి ఇందిరమ్మ ఇండ్లు, 91 మందికి రేషన్ కార్డులు, 28 మందికి ఆత్మీయ భరోసా పథకాలు మంజూరు చేశారు. తాసీల్దార్ దేశ్యా, ఏడీఏ శాంతి నిర్మల, ఏఓ సుధారాణి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండలంలోని తిమ్మాపురంలో రైతుభరోసా పథకం కింద 570మందికి, 22 మందికి ఆత్మీయ భరోసా, 42మందికి రేషన్ కార్డులు, 70మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ప్రభుత్వ విప్ ఐలయ్య అందజేశారు. మండల ప్రత్యేకాధికారి రాజారాం, తాసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ రాములునాయక్, డిప్యూటీ తాసీల్దార్ సఫియొద్దీన్, గ్రామ ప్రత్యేకాధికారి సునీల్‌ప్రసాద్, మాజీ ఎంపీపీ మంగమ్మ, మాజీ జడ్పీటీసీ నరేందర్‌గుప్తా పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్ : మండలంలోని మసీదుగూడెంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మంజూరు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, తాసీల్దార్ హరికృష్ణ పాల్గొన్నారు. అంతకుముందు చిన్నకొండూరులో ప్రమాదానికి గురైన తీగుళ్ల భానును ఎమ్మెల్యే పరామర్శించారు.

రామన్నపేట : మండలంలోని ఉత్తటూరు గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పథకాలను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదివారం ప్రారంభించి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. తాసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీఓ యాకూబ్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ : మండలంలోని బండసోమారంలో లబ్ధిదారులకు జడ్పీ సీఈఓ ఎన్.శోభారాణి ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సీహెచ్.శ్రీనివాసరావు, ఎంపీఓ దినకర్ గౌడ్, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి : మండలంలోని వంకమామిడి గ్రామంలో ప్రభుత్వం ప్రారంభించిన 4పథకాలను అదనపు కలెక్టర్ గంగాధర్ ఆదివారం ప్రారంభించి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. 126 మందికి రేషన్ కార్డులు, 514 మందికి రైతు భరోసా, 96 మందికి ఇందిరమ్మ ఇండ్లు, 39 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మంజూరు పత్రాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. డీపీఓ సునంద, ఇన్‌చార్జి తాసీల్దార్ నాగేశ్వర్‌రావు, ఎంపీడీఓ రాపర్తి భాస్కర్, ఎంపీఓ మజీద్ పాల్గొన్నారు.

ఆలేరు రూరల్ : మండలంలోని మంతపురి గ్రామంలో 73మందికి రేషన్ కార్డులు, 44మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 364 మందికి రైతు భరోసా, 49మందికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మండల ప్రత్యేకాధికారి గోపాల్ ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేకాధికారి చైతన్య, తాసీల్దార్ అంజిరెడ్డి, ఎంపీడీఓ సత్యాంజనేయప్రసాద్, ఏఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని బూరుగుపల్లిలో 4పథకాల లబ్ధిదారులకు మండల ప్రత్యేకాధికారి జినుకుల శ్యాంసుందర్ మంజూరు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ దామోదర్, ఎంపీడీఓ నాగవేణి, ఏఓ పద్మజ, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలరాజుగౌడ్ పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండలంలోని కోనాపురంలో 25మందికి రేషన్ కార్డులు, 29మందికి ఇందిరమ్మ ఇండ్లు, ఇద్దరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ప్రొసీడింగ్ పత్రాలను మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఐనాల చైతన్యామహేందర్‌రెడ్డి అందజేశారు. మండల ప్రత్యేకాధికారి జగదీశ్, ఎంపీడీఓ ఝాన్సీ లక్ష్మీబాయి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏపీఓ యాదగిరి, ఏఓ శ్రీఉమ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని బోయిన్‌పల్లి గ్రామంలో 23మందికి రేషన్ కార్డులు, 62మందికి ఇందిరమ్మ ఇండ్లు, 221మందికి రైతు భరోసా, ఐదుగురికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మంజూరు పత్రాలను మండల ప్రత్యేకాధికారి జ్యోతికుమార్ అందజేశారు. భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైసు రాజేశ్, తాసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ రాజాత్రివిక్రమ్, ఎంపీఓ శ్రీమాలిని, ఏఓ దుర్గేశ్వరి, ఏపీఓ లక్ష్మి పాల్గొన్నారు.

బీబీనగర్ : మండలంలోని రుద్రవెల్లి గ్రామంలో 32మందికి రేషన్ కార్డులు, 54 మందికి ఇందిరమ్మ ఇండ్లు, 24మందికి ఆత్మీయ భరోసా పొసీడింగ్స్ అందజేశారు. మండల ప్రత్యేకాధికారి సుభాషిణి, తాసీల్దార్ శ్రీధర్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండలంలోని మానాయికుంటలో 103 మందికి రేషన్ కార్డులు, 83మందికి ఇందిరమ్మ ఇండ్లు, 16 మందికి ఆత్మీయ భరోసా పథకాల ప్రొసీడింగ్స్‌ను అధికారులు అందజేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ శంకరయ్య, మండల ప్రత్యేకాధికారి కృష్ణ, ఎంపీఓ ప్రేమలత, ఏఓ అరుణకుమారి పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని పాటిమట్లలో 90మందికి ఇందిరమ్మ ఇండ్లు, 96 మందికి రేషన్ కార్డులు, 27మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 553 మందికి రైతు భరోసా మంజూరు పత్రాలను మండల ప్రత్యేకాధికారి బి.యాదయ్య అందజేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ బాలాజీ, ఏఓ కీర్తి, ఏపీఓ కరుణాకర్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

మోటకొండూర్ : మండలంలోని కదిరేణిగూడెంలో ఇందిరమ్మ ఇండ్లకు 135 దరఖాస్తులు రాగా 21మందికి, రేషన్ కార్డుల కోసం 101 మంది దరఖాస్తు చేసుకోగా.. 38 మందికి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 10మందికి మాత్రమే ప్రొసీడింగ్ పత్రాలు అందించారు. తాసీల్దార్ శాంతిలాల్, మండల ప్రత్యేకాధికారి శ్రీధర్, ఎంపీడీఓ ఇందిర, ఏఓ రమాదేవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని అతి చిన్న గ్రామమైన బురుజుబావి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 118 మంది దరఖాస్తు చేసుకోగా.. 28 మందిని ఎంపిక చేశారున. రేషన్ కార్డుల కోసం 44 దరఖాస్తులు రాగా.. 37మందిని ఎంపిక చేశారు. వీరితోపాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఒక మహిళకు, రైతు భరోసా కింద 178 మంది రైతులకు మంజూరు పత్రాలు అందించారు. నిరుపేదలమైన తమకు ఇందిరమ్మ ఇల్లు ఎందుకు ఇవ్వలేదని పేదలు కొందరు అధికారులను నిలదీశారు.

కోతులాపురంలో అధికారుల నిలదీత

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని కోతులాపురంలో 44 మందికి ఇందిరమ్మ ఇండ్లు, 294 మందికి రైతు భరోసా, 43 మందికి ఆత్మీయ భరోసా, 87 మందికి రేషన్ కార్డుల ప్రొసీడింగ్ పత్రాలను అధికారులు అందజేశారు. అయితే.. అర్హులకు కాకుండా అనర్హులకు కేటాయించారని గ్రామస్తులు ఆందోళన చేశారు. ఉన్న వారికే రెండేసి పథకాలు ఇస్తున్నారని, నిరుపేదలకు రేషన్ కార్డులు, ఇండ్లు ఎందుకు రాలేదని ప్రత్యేకాధికారి జయశ్రీ కారును అడ్డుకున్నారు. తనకు ఇందిరమ్మ ఇల్లు రాకపోవడంతో ఓ మహిళ ఆత్మీయ భరోసా పథకం ప్రొసీడింగ్‌ను అధికారులకు తిరిగి ఇచ్చేసింది. నిరుపేదకు చెందిన తనకు ఆత్మీయ భరోసా పత్రం ఇచ్చారు. కానీ.. ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదని ఓ వృద్ధురాలు కన్నీటి పర్యంతమైంది. కార్యక్రమంలో తాసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ ప్రమోద్ కుమార్, ఎంపీఓ నర్సింహారావు, ఏపీఓ ప్రశాంతి పాల్గొన్నారు.



నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదని కన్నీటి పర్యంతమవుతున్న వృద్ధురాలు వంగూరి నాగమ్మ

యాదగిరిగుట్ట : సైదాపురంలో లబ్ధిదారులకు ఉత్తర్వుల కాపీని అందజేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

రామన్నపేట : ఉత్తటూరు గ్రామంలో లబ్ధిదారులకు పథకాల మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

చౌటుప్పల్ రూరల్ : మసీదుగూడెంలో లబ్ధిదారుకు రైతు భరోసా మంజూరు పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి